క్లుప్తంగా

కేటీఆర్ ఆర్థిక సాయం



చెక్కు అందజేస్తున్న మాజీ మంత్రి కేటీఆర్

ఇల్లెందురూరల్: మండలంలోని బాలాజీనగర్ గ్రామపంచాయతీ ఆజాద్‌నగర్‌కు చెందిన పొదిల అన్నపూర్ణ అలియాస్ కాశమ్మకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. పేదరికంతో ఉన్న అన్నపూర్ణ తన కుమార్తె చదువు కోసం సాయం చేయాలని కోరుతూ మంత్రి కేటీఆర్‌ను కలిసింది. అన్నపూర్ణ కుటుంబ పరిస్థితిని మాజీ మంత్రి కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. భర్త నాగేశ్వరరావు, కుమారుడు ఉమేష్‌చంద్ర కూలీ పనులు చేస్తుంటారని, కుమార్తె ఉదయ్ వర్షిత నర్సింగ్ చదువు కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించింది. దీంతో స్పందించిన కేటీఆర్ రూ.లక్ష చెక్కును ఆమెకు అందజేశారు.

బహుజన కార్మిక విభాగం మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

జూలూరుపాడు: బహుజన కార్మిక విభాగం మండల కమిటీ ఎన్నిక ఆదివారం జూలూరుపాడులో జరిగింది. జిల్లా నాయకుడు తంబర్ల నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఆ సంఘం సమావేశంలో నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నిమ్మటూరి లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడిగా సునావత్ లక్ష్మణ్, కార్యదర్శిగా బి.నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్మికులు భోగా లలిత, ఇరప రాధిక, పాయం శేషమ్మ, లక్ష్మి, భూక్యా సాలి, కవిత, ప్రేమమ్మ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యవసరాలు అందజేత



సరుకులు అందజేస్తున్న భాస్కర్

పాల్వంచ: పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీలోని క్రీస్తు సంఘం చర్చిలో ఆదివారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూలైఫ్ సొసైటీ చైర్మన్ సాలి భాస్కర్ పేదలు, దివ్యాంగులు, లెప్రసీ రోగులకు నూతన వస్తువులు, 18 రకాల నిత్యవసరాల కిట్లను అందించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సాలి భాస్కర్ మాట్లాడుతూ... పేదలను ఆదుకోవడంలో ప్రతీఒక్కరు ముందుండాలన్నారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్‌జేకే అహ్మద్, నరసింహాచారి, వెంకటరత్నం, ప్రేమ్‌దాస్, పరంజ్యోతి, స్టాలిన్, వేణు, ఆర్‌కే వెంకటేశ్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలి



మాట్లాడుతున్న ముత్యాల విశ్వనాథం

పాల్వంచ: ఈ నెల 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమసమాజ నిర్మాణం కోసం ఆవిర్భవించిన సీపీఐ నాటి నుంచి నేటి వరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతూ, ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందన్నారు. అమర వీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు.

జూలూరుపాడు: ఈ నెల 26న సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ నిరంతరాయంగా పోరాటాలు చేస్తుందన్నారు.

విద్యుత్ వెలుగుల్లో
సర్వాంగ సుందరంగా చర్చిలు



టేకులపల్లి: సులానగర్‌లోని ఆర్‌సీఎం చర్చి

ఏసు పుట్టిన రోజు క్రిస్మస్‌ను సోమవారం ఘనంగా జరుపుకునేందుకు కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లోని చర్చిలను రంగురంగుల విద్యుత్‌దీపాలు, చమ్కీలు, రంగు కాగితాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. మార్కెట్‌లో పండుగ సందడి కనిపించింది. అన్ని రకాల దుకాణాలు కిటకిటలాడాయి. ఆదివారం రాత్రి నుంచే చర్చిల్లో ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. మందిరాలన్నీ భక్తులతో సందడిగా మారాయి. చర్చిల్లో క్రైస్తవులు సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు ఫాదర్లు, పాస్టర్లు అన్ని ఏర్పాట్లు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



పాల్వంచ: ఆర్‌సీఎం చర్చిలో బాలయేసు



కొత్తగూడెంటౌన్: సెయింట్ అండ్రూస్ చర్చి..



చర్చిలో పశువుల పాక..



ముస్తాబైన సెయింట్ థామస్ చర్చి లోపలి భాగం



పాల్వంచ: ఆర్‌సీఎం చర్చిలో పశువుల పాక



సుజాతనగర్‌లో వీధి సువార్తలో క్రైస్తవులు



టేకులపల్లి షాలేము చర్చిలో క్రిస్మస్ ట్రీ



జూలూరుపాడు: బిలీవర్స్ ఈస్టర్న్ చర్చి



ఇల్లెందురూరల్: ముస్తాబైన సుంకరగూడెం చర్చి



పాల్వంచ: క్రిస్మస్ కేక్ కొనుగోలు చేస్తున్న దృశ్యం



టేకులపల్లి: సులానగర్‌లోని సీఎస్ఐ చర్చి



రామవరంలోని సెయింట్ థామస్ చర్చి..

క్రిస్మస్ కానుకల పంపిణీ



క్రిస్మస్ కానుకలను అందజేస్తున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

జూలూరుపాడు: ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గం అందరికీ అనుసరణీయమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఆదివారం జూలూరుపాడు ఏవీఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేద క్రిస్టియన్లకు ఉచితంగా అందజేస్తున్న దుస్తులు (క్రిస్మస్ కానుకలు) 150 మందికి అందజేశారు. మాట్లాడుతూ.. సర్వమత సమానత్వమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. క్రైస్తవులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అదేవిధంగా పాస్టర్లకు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యేను పాస్టర్లు, దిశ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లేళ్ల వెంకటరెడ్డి, బొర్రా రాజశేఖర్, అల్లాడి నరసింహారావు, తహసీల్దార్ శారద, గిర్దావర్ తిరుపతిరావు, గుండెపిన్ని విజయ, మాలోత్ మంగీలాల్ నాయక్, నున్నా రంగారావు, చెరుకుమళ్ల కృష్ణయ్య, వేల్పుల నరసింహారావు, కొలిపాక బాబురావు, నర్వనేని పుల్లారావు, పోతురాజు నాగరాజు, కొదుమూరి కోటేశ్వరరావు, గుగులోత్ రాంబాబు దంపతులు, వాంకుడోత్ కిషన్ నాయక్, చలమల నరసింహారావు, బానోత్ హాతిరామ్, చింతా జగన్నాథం, పాస్టర్లు కబీర్ దాసు, సుభాకర్, నతానేయులు, ఎలీషా, మహేష్ విక్టర్, రాంచందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా ఏసు పుట్టినరోజు



కేక్ కట్ చేస్తున్న వార్డు కౌన్సిలర్ పద్మ

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం పదో వార్డులో ఆదివారం క్రిస్మస్ వేడుకలను వార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మ కేక్ కట్ చేసి పంచారు. మాట్లాడుతూ... ఏసు క్షమా గుణం కలిగిన గొప్ప దైవం అన్నారు. రాబోయే విపత్కర పరిస్థితుల నుంచి సమస్త జనులను కాపాడే రక్షకుడు ఏసు ప్రభువు అన్నారు. పాపులను కూడా క్షమించే దయామయుడని, అన్ని మతాల లాగానే క్రిస్టియన్ మతంలో కూడా ఏసు ప్రభు విపత్కర పరిస్థితుల నుంచి సమస్త ప్రజలను రక్షిస్తూ లోక రక్షకుడిగా పిలువబడుతున్నారని పేర్కొన్నారు. ఆయన పుట్టిన రోజునే దేశంలోని క్రిస్టియన్లు క్రిస్మస్ పండుగను జరుపుకుంటారని చెప్పారు. తీట్ల శాంత, అంగన్‌వాడీ టీచర్ సరోజ, ముద్దం మార్తమ్మ, హేమలత, సైదమ్మ పాల్గొన్నారు.


కరోనాపై అప్రమత్తంగా ఉండాలి



మాస్కులు అందజేస్తున్న కొత్వాల

పాల్వంచ: దేశంలో కరోనా మహమ్మారి మళ్లీ వ్యాపిస్తోందని, కొత్త వేరియంట్ పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్‌కు చెందిన ఇమ్మానియేల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కోవిడ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాస్కులను పంపిణీ చేసారు. కొత్వాల మాట్లాడుతూ.. ప్రజలు నిత్యం భౌతిక దూరం పాటించాలన్నారు. కోవిడ్ నియంత్రణ సామాజిక బాధ్యత అన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కె.అనిల్‌కుమార్, ఐఎన్‌టీయూసీ నాయకులు ఎస్‌ఎ.జలీల్, మాలోతు కోటి, రాము, మురళీ, రాము, నాగేశ్వరరావు, చిరంజీవి, కృష్ణారావు, సాంబశివరావు, బాలు నాయక్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం..



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

చుంచుపల్లి: తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అనంతుల లక్ష్మీనారాయణ, కార్యదర్శి దూలం నటరాజ్ అన్నారు. ఆదివారం జిల్లా ఉద్యోగుల సంఘం కుటుంబ సభ్యులతో కొత్తగూడెంలో వనభోజన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. పద్మశాలీ ఉద్యోగులు, కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం పనిచేస్తుందని చెప్పారు. ఉద్యోగుల సంఘం బలోపేతం కోసం అందరూ కలిసి కట్టుగా ముందుకురావడం అభినందనీయమన్నారు. జిల్లాలో పనిచేస్తున్న పద్మశాలీ ఉద్యోగుల ఐక్యతకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పసునూటి వెంకటేశ్వర్లు, దానం నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ కొండ సర్వేశ్వరరావు, కొండి పద్మజ, కార్యవర్గ సభ్యులు బాతాల వెంకటేశ్వర్లు, కుంట శంకరయ్య, బింగి గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్‌లో ఉత్తమ మార్కులు సాధించి జేఎన్‌టీయూలో బీటెక్ చదువుతున్న పొట్టబత్తిని మనీషాను ఉద్యోగుల సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

వలస నాయకులకు చరమగీతం పాడాలి



మాట్లాడుతున్న కాపు కృష్ణ

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో పది సంవత్సరాలు టీబీజీకేఎస్ యూనియన్‌లో వివిధ పదవులు పొంది, ఇటీవల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలవటంతో యూనియన్ వీడిపోయే వలస నాయకులకు చరమగీతం పాడే సమయం ఆసన్నమయిందని టీబీజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ ఆరోపించారు. ఆదివారం కొత్తగూడెం ఏరియా పరిధిలోని జేవీఆర్‌ఓసీ గేట్ మీటింగ్‌లో, కార్మికవాడల్లో ఈనెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాట్లాడుతూ.. టీబీజీకేఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, కేసీఆర్ సింగరేణి కార్మికులకు చేసిన సేవలను కార్మికులు మర్చిపోలేదని, కార్మికులు టీబీజీకేఎస్ పక్షాన ఉన్నారని, టీబీజీకేఎస్ ఒక్కటే కార్మికుల పక్షాన ఉండి పోరాడుతుందని, బాణం గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి కూసన వీరభద్రయ్య, కార్మికులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తా..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ: ప్రజల పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక దమ్మపేట సెంటర్‌లో టీడీపీ ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేనిని ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ... పట్టణంలోని కొన్ని సర్వే నంబర్ 817తో పాటు పలు నంబర్ల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదే విధంగా కేటీపీఎస్ ఆర్టిజన్లను ప్రభుత్వం పూర్తిస్థాయి ఉద్యోగులుగా తీసుకోవాలన్నారు. పైపులైన్ల లీకేజీల సమస్య అధికంగా ఉందని, దీనివల్ల రోడ్లన్నీ దెబ్బతింటున్నాయని, వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. తన గెలుపునకు కృషి చేసిన పలు పార్టీలు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కనగాల అనంతరాములు, వీరమాచినేని రత్నాకర్, వైద్యులు రామ్మోహన్ రావు, సుధాకర్, నల్లమల్ల వేణు, బుల్లయ్య, సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, నిమ్మల రాంబాబు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ క్రీడాకారులకు ఎమ్మెల్యే బెస్ట్ ఆఫ్ లక్

సింగరేణి(కొత్తగూడెం): ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు మహారాష్ట్రలో ఎస్‌జీఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్–19 జాతీయ క్రీడా పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో పాల్గొనబోతున్న కొత్తగూడెం న్యూస్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ క్రీడాకారులను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం మెడల్స్‌తో సత్కరించి, క్రీడాకారులు ధైర్యంగా క్రీడల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్రానికి, నియోజకవర్గానికి మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మాట్లాడుతూ.. తాము క్రీడల్లో నైపుణ్యం పొందడానికి తమరే కారణమని, మేము కోరగానే తమరు సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో చుంచుపల్లి మండల సెక్రటరీ వాసిరెడ్డి మురళి, ఎండీ బాబ్జి, కోచ్‌లు నరేష్, డి.మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అవకాశవాద సంఘాలను ఓడించండి



మాట్లాడుతున్న కె.సారయ్య

ఇల్లెందు: సింగరేణి ఎన్నికల్లో అవకాశవాద సంఘాలను ఓడించాలని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జేకే ఓసీ, జీఎం ఆఫీస్ వద్ద జరిగిన ఫిట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు సాధించుకున్న హక్కుల వెనుక ఏఐటీయూసీ పోరాటాలు, త్యాగాలు దాగి ఉన్నాయని తెలిపారు. సింగరేణిలో ఉద్యోగులు గుర్తింపు పొంది మెరుగైన వేతనాలు పొందుతున్నారంటే సింగరేణి కాలరీస్ వర్కర్ యూనియన్ వల్లే సాధ్యం అయిందన్నారు. సింగరేణిలో ప్రైవేటీకరణను ఆపే దమ్ము ఇతర సంఘాలకు లేదన్నారు. సింగరేణిలో 2008 అగ్రిమెంట్ ప్రకారం బొగ్గు తీసే పనులను సింగరేణి ద్వారా తీసే విధంగా ఏఐటీయూసీ కృషి చేస్తుందన్నారు. రాబోవు సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని సారయ్య కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచీ కార్యదర్శి నజీర్ అహ్మద్, దాసరి రాజారామ్, గడదాసు నాగేశ్వరరావు, ముస్తాఫా, సుందర్, సంజీవచారీ, అజ్మీరా కిషోర్, వీరన్న, గాలిబ్ సాహెబ్, శ్రీనివాస్, మంచాల వెంకటేశ్వర్లు, దాట్ల వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా నాయకులు దేవర కొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగరేణికి పూర్వవైభవం కల్పిస్తాం..



మేనిఫెస్టోను ఆవిష్కరిస్తున్న బీఎంఎస్ కాంట్రాక్ట్ కార్మికులు

సింగరేణి(కొత్తగూడెం): దేశ క్షేమం.. సింగరేణి అభివృద్ధి.. కార్మికుల యోగక్షేమాల కోసం బీఎంఎస్ నిరంతరం కృషి చేస్తుందని ఈనెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కాగడా గుర్తుపై ఓటు వేయాలని సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇనుపనూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం బీఎంఎస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన యూనియన్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో యూనియన్ మేనిఫెస్టోను ఆవిష్కరించారు. మాట్లాడుతూ... సింగరేణికి పూర్వవైభవం కల్పించటానికి, కార్మికుల పిల్లలకు మెరుగైన విద్య, కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించటానికి, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం, కార్మికుల ఇన్‌కమ్ ట్యాక్స్ రీయింబర్స్‌మెంట్ చేయడానికి యాజమాన్యంతో చర్చించి కార్మికులకు మేలు చేసే బీఎంఎస్ యూనియన్‌ను మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల రాకేష్, బుల సత్యనారాయణ, శేషసాయి, గణేష్, శ్రీనివాస్, రాజు, సతీష్, సోమరాజు, శ్రీనివాస్, వరుణ్, నాగేందర్‌బాబు, పాష, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ చర్యలపై బీఎంఎస్ కృషి చేస్తుంది..



మాట్లాడుతున్న పవన్ కుమార్

ఇల్లెందు: సింగరేణిలో మెరుగైన క్యాడర్ స్కీం కోసం బీఎంఎస్‌ను గెలిపించాలని బీఎంఎస్ ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్ కోరారు. ఆదివారం ఇల్లెందులోని సీహెచ్‌పీ, ఏరియా వర్క్ షాప్, ఆస్పత్రి, జీఎం కార్యాలయం వద్ద జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులకు ఇన్‌కం ట్యాక్స్ రీయింబర్స్‌మెంట్, అన్ని ఏరియాలలో సీబీఎస్‌ఈ స్కూల్స్ ఏర్పాటు, మహిళా కార్మికుల కోసం క్రంచ్ ఏర్పాటు, సీఈఆర్ క్లబుల ఆధునీకీకరణ, ప్రతీ రీజియన్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తామని తెలిపారు. సీఎంపీఎఫ్‌లో జరిగిన కుంభకోణాల మీద విచారణ చేయిస్తామన్నారు. సింగరేణిలో రక్షణ సూత్రాలు పటిష్టం చేసేందుకు బీఎంఎస్ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీఎంఎస్ బ్రాంచీ ఉపాధ్యక్షులు నాయిని సైదులు, ఆరుట్ల మాధవరెడ్డి, లీలా కృష్ణ, నాగేశ్వరరావు, శివ, పరంజ్యోతి, శ్రీనివాస్, భద్రం పాల్గొన్నారు.

హక్కులు సాధించిన ఘనత విప్లవ సంఘాలదే



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న అనురాధ

టేకులపల్లి: సింగరేణి సంస్థలో బావుల మూసివేత, ఉద్యోగాల కుదింపు, ప్రైవేటీకరణ విచ్చలవిడిగా కొనసాగుతోందని యాజమాన్యం, ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, పారిశ్రామిక వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన కార్మిక సంఘాలు దానిని విస్మరించాయని ఆరోపించారు. హక్కుల రక్షణకు విప్లవ కార్మిక సంఘాల చక్రంలో సుత్తిగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.అనురాధ, గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి జే.సీతారామయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ పిలుపునిచ్చారు. సింగరేణి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఓపెన్ కాస్ట్‌లో గేటు మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. గుడ్డు, రొట్టె, బెల్లం, అరటిపండు మొదలు ఇళ్లస్థలాలు, విద్యుత్, విద్య, వైద్యం సౌకర్యాల కోసం అనేక పోరాటాలు చేసి సాధించాయని నేడు అవి కనుమరుగయ్యాయని విమర్శించారు. సోలార్ పవర్ ప్లాంట్, జైపూర్ పవర్ ప్లాంట్ ఇలా అనేక సంస్థలలో సొమ్ము సింగరేణి కార్మికులది... లాభాలు మాత్రం ప్రైవేటు కాంట్రాక్టర్లదని విమర్శించారు. వేజ్ బోర్డు సంఘాలు కార్మికుల గురించి పట్టించుకోవడం లేదని, కార్మికుల పక్షాన నిలబడి ఉద్యమాలు చేస్తున్న విప్లవ కార్మిక సంఘాల చక్రంలో సుత్తి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో బయ్యా వరప్రసాద్, కే.సారంగపాణి, బి.రామ్‌సింగ్, నోముల భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇతరుల జోక్యం తగదు



మాట్లాడుతున్న కామేశ్

పాల్వంచ: ప్రభుత్వ కార్యక్రమాల్లో అనధికార వ్యక్తుల జోక్యం తగదని బీఎస్పీ కొత్తగూడెం అసెంబ్లీ ఇన్‌చార్జ్ యెర్రా కామేశ్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొంటున్న కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించడం లేదని, ప్రజాప్రతినిధులు కాకుండా కూటమి నేతలంతా స్టేజీ ఎక్కుతున్నారని విమర్శించారు. అధికారులు తక్షణం ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, కాటబోయిన వసుంధర, నర్సింహారావు, వసంతరావు పాల్గొన్నారు.